E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 29-06-2025 (వారం) ఆదివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



13 మంది మావోయిస్టుల లొంగుబాటు » 3లో

మెరిసిన మంధాన, శ్రీ చరణి.. తొలి టీ20లో ఇంగ్లాండ్‌పై భారత్ ఘన విజయం » 6లో



'బ్యాంకులు అప్పులు ఇవ్వడం పై దృష్టి పెట్టాలి' » 4లో




బీర్ తాగుతూ గ్లామర్ ట్రీట్ ఇచ్చిన హీరోయిన్ » 5లో



## పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

ఈ కబురు,హైదరాబాద్: నగర వాసులకు శుభవార్త. ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు ఇంధనం, సమయం ఆదా చేయడానికి నిర్మించిన మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. 1.2 కిలో మీటర్ల మేర ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన పీజేఆర్) ఫ్లైఓవర్‌ను శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే మాదాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో పాటు ఫైనాన్షియల్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతానికి వెళ్లడానికి మార్గం సుగమమవుతుంది. ట్రాఫిక్ కష్టాలు తొలగడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

తరువాయి 2లో



## ఆటంకాలు అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



ఈ కబురు,హైదరాబాద్: ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు.

తరువాయి 2లో

## అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా.. తో మాట్లాడిన ప్రధాని మోడీ



ఈ కబురు: కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఆయన జూన్ 25న ఫ్లోరిడాలోని నాసా యొక్క కెనడీ స్పేస్ సెంటర్ నుంచి ఎక్సియం-4 (Ax-4) మిషన్‌లో భాగంగా స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా ISSకి చేరుకున్నారు. ఈ మిషన్‌లో ఆయనతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్ (కమాండర్), పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నియవ్స్కీ, హంగరీకి చెందిన టిబోర్ కపు కూడా ఉన్నారు. ఈ మిషన్ జూన్ 26, 2025న ISS యొక్క హార్మోనీ మాడ్యూల్‌తో విజయవంతంగా డాక్ చేసింది.

» 2లో



## నవీ ముంబయి ఎయిర్ పోర్టు నుంచి ఎప్పటి నుంచి విమానాల రాకపోకలంటే?

ఈ కబురు: నవీ ముంబై ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టు నుంచి విమానాల రాకపోకలు సెప్టెంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు అదానీ గ్రూప్, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ కి అధికారికంగా తెలియజేసింది. విమానాశ్రయం నిర్మాణ బాధ్యతలు చేపట్టిన అదానీ గ్రూప్, విమానాశ్రయ ప్రాజెక్ట్ సమీక్ష కోసం కమిటీ సభ్యులు అక్కడికి వెళ్లిన సందర్భంగా నిర్మాణ పురోగతిపై ప్రజేంటేషన్ ఇచ్చారు అధికారిక సమాచారం ప్రకారం.. సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రారంభోత్సవాన్ని నిర్వహించేందుకు అదానీ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నాయి. మొదటగా స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న విమానాల ప్రారంభానికి ప్రణాళికలు రూపొందించినా, టెర్మినల్ పనులు పూర్తికాకపోవడం వల్ల సెప్టెంబర్ 17వ తేదీ నాటికి పూర్తి చేయాలన్న దిశగా చర్యలు సాగుతున్నాయి.

తరువాయి 2లో

## వక్రబుద్ధి మార్చుకోని పాక్.. టెర్రరిస్ట్ శిబిరాల రీయాక్టివేట్..



» 2లో

## ఎన్నిసార్లు పసుపు బోర్డును ప్రారంభిస్తారు: ఎమ్మెల్సీ కవిత



» 2లో

## డీల్ కుదరాలంటే.. ఖమేనీని ట్రంప్ మర్యాదగా సంబోధించాలి: ఇరాన్



తరువాయి 3లో

## యాంటీ మిస్సైల్.. 11 రోజుల్లోనే 20%వినియోగించిన అమెరికా!



ఈ కబురు: ఇరాన్ దాడులను ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా అండగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తమ అధునాతన క్షిపణి నిరోధక రక్షణ వ్యవస్థలను ఇజ్రాయెల్‌లో మోహరించింది. ఇరాన్ ప్రతిదాడులను తిప్పికొట్టే క్రమంలో అగ్రరాజ్య బలగాలు.. 11 రోజుల్లోనే తమ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి వ్యవస్థల్లో 15 నుంచి 20శాతం వినియోగించినట్లు తాజాగా ఓ నివేదిక అంచనా వేసింది.

తరువాయి 3లో

## జులై 1న తెలుగు రాష్ట్రాల భాజపా అధ్యక్షుల ఎన్నిక




ఈ కబురు,హైదరాబాద్: భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది.

తరువాయి 2లో

## మా మద్దతుతో గెలిచి మాకు వ్యతిరేకంగా పని చేస్తున్నారు: కొండా మురళి సంచలన లేఖ



ఈ కబురు: ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ లో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై కొండా మురళి సంచల వ్యాఖ్యలు చేశారు. ఇవాళ గాంధీ భవన్ లో పీసీసీ క్రమశిక్షణ కమిటీని కలిసి కొండా మురళి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో ఏం జరుగుతుందో క్రమశిక్షణ కమిటీకి ఆరు పేజీలతో కూడిన లేఖలో వివరించారు. ఈ సందర్భంగా ఈలేఖలో ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. 2007 అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను వరంగల్ జిల్లాకు సంబంధించిన వ్యవహారాన్ని నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాకు అప్పగించారని, పునర్వ్యవస్థీకరణ తర్వాత వరంగల్ వ్యవహారాలు మొత్తం నేనే పర్యవేక్షించానని చెప్పారు. వరంగల్ జిల్లా నుంచి ఎక్కువ మంది దళితులు, గిరిజనులకు అవకాశం దక్కాలని ఈ జిల్లాలో ఎక్కువ మంది పునర్విభజనలో ఆయా వర్గాలకే నేను సీట్లు కేటాయించాననన్నారు. అట్టడగుకు వర్గాలకే న్యాయం జరగాలన్నది నా సిద్ధాం అని నేను నా రాజకీయ పంథాను ప్రారంభించిందే నిమ్న వర్గాలకు న్యాయం చేయాలని లేఖలో పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో ఉన్న రెండు పార్లమెంట్ స్థానాలు నిమ్న వర్గాలకు కేటాయించడంలో నాడు నాదే కీలక పాత్ర అని వరంగల్ పార్లమెంట్ ను ఎస్సీ, మహబూబాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గాల్లో చేసి దళిత, గిరిజనులకు ప్రత్యేక అవకాశం కల్పించేలా చేశానన్నారు.

తరువాయి 2లో

## ఆవును చంపిందనే కోపంతోనే పులులకు విషాహారం



తరువాయి 3 లో

## కేంద్రమంత్రి అమిత్ షా ఇందూరు పర్యటనకు భారీ బందోబస్తు



తరువాయి 3లో

ఈ-కబురు
29- 06 -2025
ఆదివారం
e-kaburu.com

మొదటి పేజీ తరువాయి

# ఆటంకాలు అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



ఈ కబురు,హైదరాబాద్: ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. “ హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పి.జనార్ధన్‌రెడ్డి (పీజేఆర్) చేసిన కృషి మరువలేనిది. ఆయన పోరాటాల వల్లే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయి. ఎప్పుడు పిలిచినా పలికే పేదల నాయకుడిగా ఎంతో గొప్ప పేరు సంపాదించారు. హైదరాబాద్ దోమలగూడలోని పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజీగా కనిపించేది. పీజేఆర్ కృషితోనే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైంది. హైటెక్ సిటీకి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన పునాది రాయి వేస్తే.. చంద్రబాబు దాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది. ఎంత మంది రాక్షసులు అడ్డుపడినా మా యజ్ఞం ఆగదు. రైజింగ్ తెలంగాణ2047 లక్ష్యంతో మాతో అందరూ కలిసి వస్తున్నారు.

3 లేయర్లుగా తెలంగాణ..

3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది.

చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మ కుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి చేస్తే 5లక్షల ఉద్యోగాలు వచ్చాయి. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది” అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు. **

## ఎన్ కన్వెన్షన్ కూల్చివేసినా.. చెరువు కోసం నాగార్జున 2 ఎకరాలు ఇచ్చారు: సీఎం రేవంత్‌రెడ్డి

ఈ కబురు,హైదరాబాద్: హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేసినా.. తమ్మిడికుంట చెరువు కోసం సినీనటుడు అక్కినేని నాగార్జున స్వచ్ఛందంగా రెండెకరాల స్థలం ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు.“నీళ్లు ఉండాల్సిన చెరువులు, కుంటలు, నాలాలను మనం కబ్జా పెట్టుకుంటే ఆ నీళ్లు ఎక్కడికి పోవాలో తెలియక నగర రోడ్లపైకి వస్తున్నాయి. అన్యాయంగా ఆక్రమించుకొని చెరువుల్లో చేపట్టిన నిర్మాణాలను హైడ్రా ద్వారా తొలగించే ప్రయత్నం చేస్తున్నాం. ఇటీవల అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్‌ను ప్రభుత్వం తొలగించింది. ఆ తర్వాత నాగార్జున గారు గుర్తించి..వారే స్వయంగా ముందుకొచ్చి నన్ను కలిసి చెరువు కోసం 2 ఎకరాలు అప్పగించారు. నగర అభివృద్ధిలో నేనొక హీరోగా ముందుంటానని నాగార్జున వాలంటీరుగా ముందుకొచ్చారు. మంచి సంకల్పంతో చెరువును అభివృద్ధి చేస్తున్నారని రెండెకరాల స్థలం ప్రభుత్వానికి అప్పగించారు” అని సీఎం తెలిపారు. మాదాపూర్‌లో సినీ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ ఫంక్షన్‌హాలును హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు ఇటీవల నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. తమ్మిడికుంట చెరువును ఆక్రమించి అనుమతి లేని నిర్మాణాలతో వ్యాపారం చేస్తున్నారంటూ హైడ్రా ఈ కూల్చివేత చర్యలు చేపట్టింది. చెరువు పూర్తిస్థాయి నీటి మట్టం (ఎఫ్‌టీఎల్), బఫర్‌జోన్‌లో కట్టడాలున్నాయని అధికారులు గుర్తించారు. వాటిలో అతి పెద్ద నిర్మాణమైన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేసిన విషయం తెలిసిందే.

మొదటి పేజీ తరువాయి

# పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



ఈ కబురు,హైదరాబాద్: నగర వాసులకు శుభవార్త. ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు ఇంధనం, సమయం ఆదా చేయడానికి నిర్మించిన మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. 1.2 కిలో మీటర్ల మేర ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన పీజేఆర్) ఫ్లైఓవర్‌ను శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే మాదాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో పాటు ఫైనాన్షియల్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతానికి వెళ్లడానికి మార్గం సుగమమవుతుంది. ట్రాఫిక్ కష్టాలు తొలగడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

ఫ్లైఓవర్ విశిష్టతలు..

ఫైనాన్షియల్ డిస్టిక్ట్, మాదాపూర్, శంషాబాద్ వెళ్లేందుకు ట్రాఫిక్ కష్టాలు ఉండవు శిల్పా లేఔట్ ఫేజ్-2 ఫ్లైఓవర్ కాగా.. దీనికి పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేశారు ప్రాజెక్టు మొత్తం వ్యయం 446.13 కోట్ల అంచనాఇందులో ఫేజ్-2 ఫ్లై ఓవర్ పూర్తి అంచనా వ్యయం రూ.182.72 కోట్లు ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ రోడ్డు వరకు 630 మీటర్లు ఆబ్లిగేటరీ స్పామ్ (స్టీల్) 450 మీటర్లు త్రీ లేన్, వెడల్పు 24 మీటర్లు క్యారెట్ వే 6 లైన్ల బై డైవర్షనల్ కొండాపూర్ వైపు డౌన్ ర్యాంప్ రెండు వైపులా 165 మీటర్లు

వెడల్పు 12 మీటర్లు

ఆరు లేన్ల ఫ్లైఓవర్‌గా నిర్మాణం

ఉపయోగాలు ఇలా..

మోహిదీపట్నం, మాదాపూర్, జూబ్లీహిల్స్ వైపు నుంచి వచ్చే వాహనాలతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద భారీ ట్రాఫిక్ జామ్‌కు ఉపశమనం ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వైపు వాహనాలు అంతరాయం లేకుండా వెళ్లొచ్చు ఉదయం, సాయంత్రం వేళల్లో హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మధ్య మెరుగైన కనెక్టివిటీ గచ్చిబౌలి జంక్షన్ వద్ద పీక్ అవర్‌లో దాదాపు 10.5 నిమిషాలు ఆదా

ట్రిపుల్ ఐటీ జంక్షన్ నుంచి గచ్చిబౌలి జంక్షన్, సైబరాబాద్ నుంచి గచ్చిబౌలి జంక్షన్‌లకు వేగంగా చేరుకునే వీలు గణనీయమైన ఇంధన ఆదా

మొదటి పేజీ తరువాయి

# జులై 1న తెలుగు రాష్ట్రాల భాజపా అధ్యక్షుల ఎన్నిక





ఈ కబురు,హైదరాబాద్: భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే రోజు అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది.

ఏపీలోనూ..

భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. జూలై 1వ తేదీన పార్టీ నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. 30వ తేదీన నామినేషన్ స్వీకరణ.. అదే రోజు సాయంత్రంలోపు ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# నవీ ముంబయి ఎయిర్ పోర్టు నుంచి ఎప్పటి నుంచి విమానాల రాకపోకలంటే?



ఈ కబురు: నవీ ముంబై ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టు నుంచి విమానాల రాకపోకలు సెప్టెంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు అదానీ గ్రూప్, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ కి అధికారికంగా తెలియజేసింది. విమానాశ్రయం నిర్మాణ బాధ్యతలు చేపట్టిన అదానీ గ్రూప్, విమానాశ్రయ ప్రాజెక్ట్ సమీక్ష కోసం కమిటీ సభ్యులు అక్కడికి వెళ్లిన సందర్భంగా నిర్మాణ పురోగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు అధికారిక సమాచారం ప్రకారం.. సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రారంభోత్సవాన్ని నిర్వహించేందుకు అదానీ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నాయి. మొదటగా స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న విమానాల ప్రారంభానికి ప్రణాళికలు రూపొందించినా, టెర్మినల్ పనులు పూర్తికాకపోవడం వల్ల సెప్టెంబర్ 17వ తేదీ నాటికి పూర్తి చేయాలన్న దిశగా చర్యలు సాగుతున్నాయి. యుద్ధ ప్రాతిపదికన పనుల్లు ప్రస్తుతం నవీ ముంబై విమానాశ్రయం నిర్మాణ పనుల్లో సుమారు 13,000 మంది కార్మికులు రాత్రి పగలు పని చేస్తున్నారు. ప్రారంభ దశలో దేశీయ విమానాలే కాకుండా, అంతర్జాతీయ విమానాల సేవలను కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు రెడీ చేశారు. ఇది కేంద్ర ప్రభుత్వం అదానీ గ్రూప్ మధ్య తీసుకున్న కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. విమానాశ్రయ ప్రారంభ దశలో 2 కోట్ల మంది ప్రయాణికులు, 8 లక్షల టన్నుల కార్గో నిర్వహణ సామర్థ్యంతో నిర్వ హించేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రతి ఏడాది సుమారు 9 కోట్ల మంది ప్రయాణికులతో నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం సర్వీసులు అందించగల సామర్థ్యం కలిగి ఉంటుంది. మొత్తం ప్రాజెక్ట్ పూర్తయ్యే నాటికి ఇది వార్షికంగా 90 మిలియన్ ప్రయాణికులు (అంటే 9 కోట్లు) 3.02 మిలియన్ టన్నుల కార్గోను నిర్వహించగలదు. దీనిలో CodeE రన్‌వే, రెండు సమాంతర టాక్సీవేలు, టర్మినల్ 1 భవనం, కార్గో టెర్మినల్ తో పాటు పలు మౌలిక సదుపాయాలు ఉండనున్నాయి.

# అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా..తో మాట్లాడిన ప్రధాని మోడీ



ఈ కబురు: కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఆయన జూన్ 25న ఫ్లోరిడాలోని నాసా యొక్క కెనడీ స్పేస్ సెంటర్ నుంచి ఎక్సియం4 (Ax 4) మిషన్‌లో భాగంగా స్పేస్ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా ISSకి చేరుకున్నారు. ఈ మిషన్‌లో ఆయనతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్ (కమాండర్), పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నా న్స్కివిస్నియవ్స్కి, హంగరీకి చెందిన టిబోర్ కపు కూడా ఉన్నారు. ఈ మిషన్ జూన్ 26, 2025న ISS యొక్క హార్మోనీ మాడ్యూల్‌తో విజయవంతంగా డాక్ చేసింది.

భారత వైమానిక దళంలో టెస్ట్ పైలట్‌గా పనిచేస్తున్న శుభాంశు శుక్లా.. ఇస్రో యొక్క గగన్‌యాన్ ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన నలుగురు వ్యోమగాముల్లో ఒకరు. ఆయన రష్యాలోని యూరీ గగారిన్ కాస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్‌లో ఒక సంవత్సరం కఠినమైన శిక్షణ పొందారు. ఈ మిషన్‌లో ఆయన 14 రోజుల పాటు ISSలో ఉంటూ 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహిస్తారు. కాగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ 28న శుభాంశు శుక్లాతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడి.. శుక్లా 1.4 బిలియన్ భారతీయుల ఆకాంక్షలను తీసుకెళ్తున్నారని మోడీ పేర్కొన్నారు. తాజాగా ఈ రోజు మరోసారి.. ప్రధాని మోడీ అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లాతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తుంది.

మొదటి పేజీ తరువాయి

# మా మద్దతుతో గెలిచి మాకు వ్యతిరేకంగా పని చేస్తున్నారు: కొండా మురళి సంచలన లేఖ



ఈ కబురు: ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ లో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై కొండా మురళి సంచల వ్యాఖ్యలు చేశారు. ఇవాళ గాంధీ భవన్ లో పీసీసీ క్రమశిక్షణ కమిటీని కలిసి కొండా మురళి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో ఏం జరుగుతుందో క్రమశిక్షణ కమిటీకి ఆరు పేజీలతో కూడిన లేఖలో వివరించారు. ఈ సందర్భంగా ఈలేఖలో ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. 2007 అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను వరంగల్ జిల్లాకు సంబంధించిన వ్యవహారాన్ని నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాకు అప్పగించారని, పునర్వ్యవస్థీకరణ తర్వాత వరంగల్ వ్యవహారాలు మొత్తం నేనే పర్యవేక్షించానని చెప్పారు. వరంగల్ జిల్లా నుంచి ఎక్కువ మంది దళితులు, గిరిజనులకు అవకాశం దక్కాలని ఈ జిల్లాలో ఎక్కువ మంది పునర్విభజనలో ఆయా వర్గాలకే నేను సీట్లు కేటాయించానన్నారు. అట్టడగుకు వర్గాలకే న్యాయం జరగాలన్నది నా సిద్ధాం అని నేను నా రాజకీయ పంథాను ప్రారంభించిందే నిమ్న వర్గాలకు న్యాయం చేయాలని లేఖలో పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో ఉన్న రెండు పార్లమెంట్ స్థానాలు నిమ్న వర్గాలకు కేటాయించడంలో నాడు నాదే కీలక పాత్ర అని వరంగల్ పార్లమెంట్ ను ఎస్సీ, మహబూబాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గాల్లో చేసి దళిత, గిరిజనులకు ప్రత్యేక అవకాశం కల్పించేలా చేశానన్నారు.

నా భార్యపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు:

ఉమ్మడి ఏపీ రాష్ట్రంలోనే ఏ జిల్లాలో లేని విధంగా ఒక జిల్లాలో రెండు స్థానాలు రిజర్వు కావడం కేవలం వలంగల్ జిల్లాలో మాత్రమే సాధ్యం అయిందని అందుకోసం నేను తీవ్రంగా కృషి చేశాన్నారు. సామాజిక న్యాయం చేయాలన్న నా ప్రయత్నంలో భాగంగా ఈ ప్రక్రియలో తాను సీటును కోల్పోయానని ఇందుకు కొండా మురళియే కారణం అని చెబుతూ నాటి కాంగ్రెస్ సీనియర్ నేత రామసహాయం సురేందర్ రెడ్డి రాజకీయాల్లోంచి బయటకు వెళ్లిపోయారన్నారన్నారు. అయితే నేడు ఆయన అల్లుడు అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జిల్లా ఇన్ చార్జి మంత్రిగా ఉండి నా సతీమణి కొండా సురేఖ మీద కక్ష్య పూరితంగా వ్యవసరిస్తున్న్టలు కనిపిస్తోందని అదే కోపంతో ఆయన ఉన్నట్టు తాజా పరిణామాలు చూస్తుంటే నిశితంగా అర్థం అవుతున్నదని లేఖలో పేర్కొన్నారు.

ఆయన ఎవరి శిష్యుడో అందరికీ తీలుసు:

వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేదంర్ రెడ్డి, లోకల్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను వెంట పెట్టుకుని మా వరంగల్ ఈస్టు నియోజకవర్గంలో తిరుగుతున్నారు. అయినా మేము వారికి ఎక్కడా ఇబ్బందులు చేయలేదు. ఇదే బస్వరాజు సారయ్య మా వరంగల్ ఈస్టు నియోజకవర్గంలో నా సతీమణి కొండా సురేఖ మీద 2014లో 40 వేల ఓట్లతో ఓడిపోయారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రామసహాయం సురేందర్ రెడ్డికి ప్రధాన శిష్యుడు అనే విషయం అందరికి తెలిసిందేనన్నారు. ఇక ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ కు చెందిన నాయకులు. ఆయన గతంలో కొండా సురేఖ మీద పోటీ చేస్తే ఆ ఎన్నికల్లో కొండా సురేఖకు ఘనమైన మెజార్టీ వచ్చింది. కానీ నరేందర్ రెడ్డికి కేవలం 2 వేల ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు.

నన్నెవరూ పిలవలేదు: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీకి వచ్చేటప్పుడు నేను రాజీనామా చేసి వచ్చాను. అది నా నిబద్ధత. కొంత మంది లీడర్ల మాదిరిగి పార్టీ మారినా పదవిలో కొనసాగలేదు. భారతదేశంలోనే ఏకగ్రీవంగా గెల్చిన ఏకైక ఎమ్మెల్సీని ఈ విషయం అందరికీ తెలిసిందే. ఇక నన్ను ఎవరు పిలిచి ఈ విషయాలు చెప్పమని అడగలేదు. మన పీసీసీ ప్రెసిడెంట్, బీసీ బిడ్డ మహేశ్ కుమార్ మీద అభిమానంతో నేనే వచ్చి పార్టీకి వివరించాలని అనుకున్నాను. అందుకే స్వయంగా వచ్చి ఈ విషయాలు తెలియజేస్తున్నాను అంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అక్కడి ఎమ్మెల్యేల పరిస్థితిని లేఖలో వివరించారు. ఈ సందర్భంగా గండ్ర, రేవూరి, నాయిని, వేం నరేందర్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఉమ్మడి వరగల్ జిల్లా నేతలపై ఫిర్యాదు చేశారు. కొంత మంది మా మద్దతుతో గెలిచి ఇప్పుడు మాకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# 13 మంది మావోయిస్టుల లొంగుబాటు



ఈ కబురు,బీజాపూర్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో 13 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 8 మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.23 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని అధికారులు తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ‘ఆపరేషన్ కగార్’తో మావోయిస్టుల వైపు భారీగా నష్టం వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో పలువురు మావోయిస్టులు లొంగిపోతున్నారు.

# ఆవును చంపిందనే కోపంతోనే పులులకు విషాహారం



ఈ కబురు: తమిళనాడు కేరళ సరిహద్దుల్లోని కర్ణాటక చామరాజనగర జిల్లా హనూరు తాలూకా మలెమహదేశ్వర వన్యధామం పరిధిలో ఐదు పులులు అనుమానాస్పదంగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న అటవీశాఖ అధికారులు పులులకు విషం పెట్టి చంపిన ఓ వ్యక్తితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. కర్ణాటకకు చెందిన మాదురాజు అనే వ్యక్తి తన ఆవును పులి వేటాడి..చంపినందుకు ప్రతీకారంగా అక్కడ తిరిగే పులులకు విషం పెట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. 13 మంది మావోయిస్టుల లొంగుబాటు తాము ఎంతో అపురూపంగా పెంచుకుంటున్న 'కెంచి' అనే ఆవును ఇటీవల అడవిలో ఓ పులి వేటాడి చంపడంతో తీవ్ర ఆవేదనకు గురైన మాదురాజు ఎలాగైనా అడవిలోని క్రూరమృగాలను చంపాలని పథకం వేశాడని అధికారులు తెలిపారు. అతడి స్నేహితులు కోనప్ప, నాగరాజుల సహాయంతో చనిపోయిన తన ఆవు కళేబరంపై విషం చల్లి.. దానిని అడవికి సమీపంలో పడేసినట్లు తెలిపారు. ఆ విష కళేబరాన్ని తిన్న ఓ తల్లి పులి, నాలుగు కూనలు ప్రాణాలు కోల్పోయాయని తెలిపారు. దీంతో మాదురాజుని అతడికి సహకరించిన ఇద్దరు స్నేహితులను అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కోసం మీణ్యం ప్రాంతంలోని 'అరణ్య భవన్'కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ ఘటనపై పూర్తి నివేదిక అందిన తర్వాత నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రేకు సూచించారు.

# యాంటీ మిస్సైల్.. 11 రోజుల్లోనే 20%వినియోగించిన అమెరికా!

ఈ కబురు: ఇరాన్ దాడులను ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా అండగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తమ అధునాతన క్షిపణి నిరోధక రక్షణ వ్యవస్థలను ఇజ్రాయెల్‌లో మోహరించింది. ఇరాన్ ప్రతిదాడులను తిప్పికొట్టే క్రమంలో అగ్రరాజ్య బలగాలు.. 11 రోజుల్లోనే తమ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి వ్యవస్థల్లో 15 నుంచి 20శాతం వినియోగించినట్లు తాజాగా ఓ నివేదిక అంచనా వేసింది.

ఇరాన్ దాడులను దీటుగా తిప్పికొట్టేందుకు అత్యాధునిక క్షిపణి-నిరోధక వ్యవస్థ 'టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్" లను అమెరికా వినియోగించింది. మిలటరీ వాచ్ మ్యాగజీన్ ప్రకారం.. 60 నుంచి 80 టీహెచ్ఏఏడీ ఇంటర్‌సెప్టర్లను అగ్రరాజ్యం ఉపయోగించినట్లు అంచనా. ఒక్కో ఇంటర్‌సెప్టర్‌కు 12 నుంచి 15 మిలియన్ డాలర్ల ఖర్చు అవుతుంది. అంటే మొత్తంగా దాదాపు 800 మిలియన్ డాలర్లకుపైగా ఖర్చు కావచ్చని అంచనా.

ఇరాన్, ఉత్తర కొరియా వంటి దేశాలు మధ్యశ్రేణి క్షిపణులను భారీ స్థాయిలో వినియోగిస్తున్న నేపథ్యంలో వీటిని దీటుగా ఎదుర్కొనేందుకు టీహెచ్ఏఏడీ వ్యవస్థను అమెరికా రూపొందించింది. ఇజ్రాయెల్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో 2024లో వీటిని అక్కడ మోహరించినట్లు పెంటగాన్ అధికారులు తెలిపారు. అగ్రరాజ్యం ఏటా 50 నుంచి 60 ఇంటర్‌సెప్టర్లను తయారు చేస్తుండగా.. ఈ 11 రోజుల్లోనే పెద్దమొత్తంలో వినియోగించింది. వీటిని భర్తీ చేసేందుకు అగ్రరాజ్యానికి అనేక నెలలు పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.



# ఎన్నిసార్లు పసుపు బోర్డును ప్రారంభిస్తారు: ఎమ్మెల్సీ కవిత



ఈ కబురు : పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఇదివరకే రెండుసార్లు ప్రారంభించారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పుడు మూడోసారి ప్రారంభించేందుకు వస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, యాకుత్ పురా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు, యువకులు శనివారం ఆమె సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పసుపు బోర్డుకు పదే పదే ప్రారంభోత్సవాలు చేయడం కాదని ఎన్ డీఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. నిజామాబాద్ లోనే పసుపుకు క్వింటాల్ కు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించి వెళ్లాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించక పోవడంతో మొన్నటి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. నిజామాబాద్ జిల్లా రైతులు సంతోష పడేలా అమిత్ షా మద్దతు ధరపై స్పష్టత ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటోన్న సమస్యలను తెలంగాణ జాగృతి నుంచి లేవనెత్తుతుంటే కాంగ్రెస్ పార్టీ ఉలిక్కి పడుతోందన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు, మహిళలు, అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బతికి బట్టకట్టింది అంటే అది మహిళలతోనే అన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ, సోనియా గాంధీలే నిలబెట్టారని తెలిపారు. మహిళల గురించి జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలే కాంగ్రెస్ పార్టీ విధానమా అని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను ప్రశ్నించారు. మహిళలను తక్కువ చేసి మాట్లాడుతున్న జగ్గారెడ్డిని ఆయన భార్య, కూతురే సరిదిద్దాలన్నారు. బీసీల రిజర్వేషన్ల పెంపు బిల్లు కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్ లో ఉందని.. ఆ బిల్లును పాస్ చేస్తారా లేదా అన్న విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యువత రాజకీయాల్లోకి రావాలి :

యువత రాజకీయాల్లోకి రావాలని, జయశంకర్ సార్, కేసీఆర్ ఆలోచనల్లోంచి తెలంగాణ జాగృతి ఆవిర్భవించిందన్నారు. విద్యార్థులు, యువతకు ఎలాంటి సమస్యలున్నా వారి తరపున తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడటం మినహా ప్రజల కోసం చేసిందేమి లేదన్నారు. జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు

వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి :

గ్రామ రెవెన్యూ సేవకుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏ జేఏసీ నాయకులు ఆమెను కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో 20,555 మంది వీఆర్ఏలు ఉండగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 16,758 మందికి వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుండగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 61 ఏళ్ల వయసు పైబడిన 3,797 మంది వీఆర్ఏల వారసులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

# కేంద్రమంత్రి అమిత్ షా ఇందూరు పర్యటనకు భారీ బందోబస్తు

ఈ కబురు, నిజామాబాద్ జూన్ 28: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవంతో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం జిల్లాకు రానున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన కోసం పోలీసులు మునుపెన్నడూ లేనంతగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసు బలగాలు కొద్ది రోజుల ముందు నుంచే నగరంలో హోంమంత్రి అమిత్ షా పర్యటించనున్న ప్రాంతాలను తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఏరియా డామినేషన్ నిర్వహించారు. కేంద్ర బలగాల సమన్వయంతో పాటు ఆక్టోపస్, గ్రేహౌండ్స్, స్నైపర్ టీంలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య తెలిపారు. అమిత్ షా పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఆయన పర్యటించే రూట్లో ఎక్కడికక్కడ పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని, పోలీసు బలగాలు బైనాక్యులర్ తో అణుక్షణం పర్యవేక్షణ కొనసాగిస్తారని సీపీ సాయి చైతన్య వెల్లడించారు.

పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ తో జల్లెడ పట్టి..

జిల్లాలోని స్పెషల్ పార్టీల టీమ్స్, బి.డి టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ లతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్ కల్వర్టులు రోడ్లు మొదలగు ప్రదేశాలలో నిశితంగా తనిఖీలు నిర్వహించి ఏరియా డామినేషన్ చేసినట్లు సీపీ తెలిపారు. గత వారం రోజుల నుంచి నగరంలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్ లలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యఅతిథి హోంమంత్రి అమిత్ షా పర్యటించే ప్రాంతాల్లోని అన్ని చోట్ల, చుట్టుపక్కల ఇళ్లల్లో కూడా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించినట్లు సీపీ పేర్కొన్నారు. జిల్లా పోలీసు శాఖ అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేస్తూ, అమిత్ షా పర్యటించనున్న 10 కి.మీ వరకు ఆయా ప్రాంతాలను పూర్తిగా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమిత్ షా పర్యటించే ప్రాంతాల్లోని ప్రతి ఇంట్లో ఎవ్వరినీ కొత్తవారిని రానివ్వవద్దని ఇంటి యజమానులకు చెప్పడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కానీ, వస్తువులు కానీ కనపడితే వెంటనే డయల్ 100 కు, లేదంటే మీ స్థానిక పోలీసులకు సమాచారం అందించడమో చేయాలని సీపీ సాయిచైతన్య నగర పౌరులకు సూచించారు.

1300 మందితో భారీ బందోబస్తు

అమిత్ షా పర్యటన నేపథ్యంలో అదిలాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్, మెదక్ ,సిద్దిపేట, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచి పోలీస్ సిబ్బంది, టి.ఎస్.ఎస్.పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేయడం జరిగిందని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ పర్యటన సందర్భంగా మొదటి నుండి చివరి వరకు దారి పోడువున "సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీటితో పాటు బైనాక్యూలర్లతో కూడా పర్యటనను పూర్తిగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పాత నేరస్తులపై నిఘాను పటిష్టం చేసామన్నారు. అమిత్ షా పర్యటన సందర్భంగా ట్రాఫిక్ సిబ్బందికి, బందోబస్తులో ఉన్న పోలీస్ సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని సీపీ సాయిచైతన్య విజ్ఞప్తి చేశారు.



# దుబాయ్ క్రౌన్ ప్రిన్స్.. లంచ్‌కు వచ్చి.. రెస్టరంట్‌లో అందరి బిల్లు కట్టి!




ఈ కబురు: దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ బిన్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూం మరోసారి వార్తల్లో నిలిచారు. ఓ రెస్టరంట్‌ను సందర్శించిన ఆయన అక్కడున్న వారందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. వారందరి బిల్లులు చెల్లించి ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. నెటిజన్లు ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు.షేక్ హమ్దాన్ బిన్ మహ్మద్‌ను ముద్దుగా 'ఫజా' అని పిలుస్తుంటారు. అరబిక్‌లో సాయం చేసే వాడు అని అర్థం. అబుదాబీ యువరాజుతో కలిసి షేక్ హమ్దాన్ స్థానిక మాల్‌లో ఉన్న ఓ ఖరీదైన రెస్టరంట్ కు వెళ్లారు. ఆయన వెంట కొంతమంది స్నేహితులు, సన్నిహితులు మాత్రమే వచ్చారు. యువరాజుల రాకను గమనించిన అక్కడున్నవారు ఎంతో సంబరపడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఓ మహిళ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు.యువరాజు రాక మరచిపోని అనుభూతిని మిగిల్చిందని పేర్కొన్న ఆమె.. రెస్టరంట్‌కు వచ్చిన వారి బిల్లులన్నీ ఆయనే చెల్లించినట్లు చెప్పారు. ఆ మొత్తం రూ.6 నుంచి 7లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజకుటుంబం తీరు అద్భుతంగా ఉందని కొందరు పేర్కొనగా.. దాతృత్వంలో తండ్రి షేక్ మహమ్మద్ వారసత్వాన్ని ఆయన కొనసాగిస్తున్నారని అనేక మంది పోస్టులు పెడుతున్నారు.దుబాయ్ క్రౌన్ ప్రిన్స్‌గా షేక్ హమ్దాన్ 2008లో నియమితులయ్యారు. అంతకు ముందు 2006 నుంచి 2008 వరకు డిప్యూటీగా కొనసాగారు. కవిత్వం, సాహస క్రీడలపై మక్కువ చూపే ఆయన.. పర్యావరణంతోపాటు దాతృత్వ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తారు.

# వక్రబుద్ధి మార్చుకోని పాక్.. టెర్రరిస్ట్ శిబిరాల రీ యాక్టివేట్..

ఈ కబురు: పహల్గాం ఉగ్రదాడి కి ప్రతీకారంగా ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్.. పాక్ లోని ఉగ్రస్థావరాల పై మెరుపు దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహమ్మద్, లష్కరే తొయిబా ఉగ్ర గ్రూపులకు చెందిన పలు కీలక స్థావరాలను భారత సైన్యం నేలమట్టం చేసింది. అయినా తీరు మార్చుకోని దాయాది దేశం ఉగ్రస్థావరాలను మళ్లీ పునరుద్ధరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు, శిక్షణా శిబిరాలను తిరిగి స్థాపించడానికి అక్కడి అధికారులు చురుకుగా పని చేస్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ , పాక్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పునర్నిర్మించడానికి ఆ దేశ ప్రభుత్వం, దాని నిఘా సంస్థ ఐఎస్ఐ పెద్ద మొత్తంలో నిధులు సేకరిస్తూ..ఉగ్రసంస్థలకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇతర దేశాలు వైమానిక దాడులకు పాల్పడితే సులభంగా తప్పించుకునే విధంగా నియంత్రణ రేఖ సమీపంలోని దట్టమైన అడవుల్లో ఉగ్రవాద శిబిరాలను నిర్మిస్తున్నట్లు తెలిపాయి. లుని, పుట్వాల్, తైపు పోస్ట్, జమిలా పోస్ట్, ఉమ్రాన్వాలి, చాప్రార్, ఫార్వర్డ్ కహుటా, చోటా చక్, జంగ్లోరా వంటి ప్రాంతాలలో వీటి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించాయి. ఈ శిబిరాల్లో థర్మల్ ఇమేజర్లు, ఫోలేజ్ పెనెట్రేటింగ్ రాడార్, ఉపగ్రహ నిఘాను ఎదుర్కొనేలా రూపొందించిన అధునాతన సాంకేతిక పరికరాలు అమరుస్తున్నట్లు సమాచారం.

ఆపరేషన్ సిందూర్..

భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన దాడుల్లో బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) వంటి ఉగ్ర క్యాంపులు నేలమట్టమయ్యాయి. వీటిలో మర్కజ్ తొయిబా మదర్సా అత్యంత కీలకమైంది. దీనిని లష్కరే తొయిబా ప్రధాన కార్యాలయంగా వాడుతుంటారు. ఇక బవహల్పూర్‌లోని ఉస్మాన్ ఓ అలి క్యాంప్ జైషే ఉగ్రవాద సంస్థకు అత్యంత కీలకమైంది. భారత వైమానిక దాడుల్లో 1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్‌లో కీలక పాత్ర పోషించిన జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ సహా 170మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.



# డీల్ కుదరాలంటే.. ఖమేనీని ట్రంప్ మర్యాదగా సంబోధించాలి: ఇరాన్



ఈ కబురు: ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ని ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను టెహ్రాన్ ఖండించింది. తమతో నిజంగా అణుఒప్పందం కావాలనుకుంటే ఖమేనీని మర్యాదగా సంబోధించాలని ట్రంప్‌నకు ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ సూచించారు. ఖమేనీ హత్యకు గురికాకుండా రక్షించామని, ఆయన కృతజ్ఞత లేనివాడని ఆరోపిస్తూ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఖమేనీ ఎక్కడ ఆశ్రయం పొందారో నాకు కచ్చితంగా తెలుసు. ప్రపంచంలో అత్యంతశక్తిమంతమైన అమెరికా, ఇజ్రాయెల్ దళాల చేతుల్లో ఆయన జీవితాన్ని ముగించనివ్వలేదు. నేను అతనిని అతి ఘోరమైన చావు నుంచి రక్షించాను. అయినా, నాకు ధన్యవాదాలు తెలపలేదు' అని ట్రంప్ రాసుకొచ్చారు. ఈసందర్భంగా ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను సడలించే విషయాన్ని తాను ఇటీవల పరిశీలించానని తెలిపారు. అయినా, తనపై కోపం, ద్వేషంతో కూడిన ప్రకటనలు వస్తూనే ఉన్నాయని, అందుకే ఆంక్షల నుంచి ఉపశమనం కలిగించే విషయాన్ని విరమించుకున్నానని వెల్లడించారు. ఖమేనీని ఉద్దేశిస్తూ ట్రంప్ చేసిన పోస్టుపై ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ స్పందిస్తూ.. ఖమేనీని అగౌరవంగా సంబోధించడాన్ని ఆయన ఖండించారు. ట్రంప్ నిజంగా తమతో ఒప్పందం జరగాలని భావిస్తుంటే తమ సుప్రీం లీడర్‌ను మర్యాదగా సంబోధించాలని సూచించారు. లక్షలమంది ఖమేనీ మద్దతుదారుల మనోభావాలను దెబ్బతీయొద్దంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరాన్ ప్రజలు తమ ధైర్యాన్ని ప్రపంచానికి చూపారన్నారు. ఇజ్రాయెల్‌కు మరో దారి లేక ట్రంప్ వద్దకు పరుగెత్తుకెళ్లిందన్నారు.ఖమేనీ హత్యకు బెదిరింపులు..

ఇదిలాఉండగా.. ఖమేనీని హత్య చేస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్‌లు బహిరంగంగా బెదిరింపులకు పాల్పడటంపై ఇరాన్ తీవ్రంగా మండిపడింది. ఇది ఉగ్రవాదానికి స్పష్టమైన ఉదాహరణ అని ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ శాశ్వత ప్రతినిధి ఆరోపించారు. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఐరాసలో కోరారు.



# ‘బ్యాంకులు అప్పులు ఇవ్వడంపై దృష్టి పెట్టాలి’

కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ అర శాతం తగ్గించడాన్ని అవకాశంగా అందిపుచ్చుకుని, ఉత్పాదక రంగాలకు మరిన్ని రుణాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వ రంగ బ్యాంకులకు (పీఎస్‌బీ) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. పీఎస్‌బీల రుణ వృద్ధి మెరుగుపడుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.
గత ఆర్థిక సంవత్సరం స్థాయిలో లేదా అంతకు మించిన స్థాయిలో రుణ వృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టుకోవాలని మంత్రి సూచించినట్లు వారు వివరించారు. పీఎస్‌బీల ఆర్థిక పనితీరును సమీక్షించేందుకు ఆయా బ్యాంకుల చీఫ్‌లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆమె ఈ మేరకు సూచనలు చేశారు. ఆర్థిక సమ్మిళితత్వం సాధించేందుకు ప్రభుత్వ పథకాల్లో మరింత మంది కస్టమర్లను చేర్చేందుకు కృషి చేయాలని మంత్రి చెప్పారు.
తక్కువ వ్యయాలతో కూడుకున్న డిపాజిట్లను సమీకరించే మార్గాలు అన్వేషించాలని మంత్రి సూచించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్, పీఎం ముద్రా, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన తదితర పథకాల పురోగతిని ఈ సమావేశంలో సమీక్షించారు. 2025 ఆర్థిక సంవత్సరంలో 12 పీఎస్‌బీల మొత్తం లాభం 26 శాతం వృద్ధి చెంది రూ. 1.78 లక్షల కోట్లకు చేరింది.





# ₹15 వేల కోట్ల ఐపీఓలకు ₹1.85 లక్షల కోట్లు.. వచ్చేవారమంతా లిస్టింగుల సందడే!

ప్రైమరీ మార్కెట్‌లో మళ్లీ ఐపీఓల సందడి మొదలైంది. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో కొంతకాలం పాటు స్తబ్దత నెలకొనగా.. మళ్లీ మార్కెట్‌లో పబ్లిక్ ఇష్యూ కోసం పలు కంపెనీలు క్యూ కట్టాయి. ముఖ్యంగా జులై చివరి వారంలో ఈ సందడి మరింత ఎక్కువగా కనిపించింది. వాటికి మంచి ఆదరణ కూడా దక్కింది. హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, కల్పతరు, ఎలెన్‌బ్యారీ ఇండస్ట్రియల్ గ్యాసెస్, సంభవ్ స్టీల్ ట్యూబల్స్, గ్లోబ్ సివిల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థలు సంయుక్తంగా రూ.15,600 కోట్లు సమీకరించేందుకు సబ్‌స్క్రిప్షన్‌కు రాగా.. రూ.1.85 లక్షల కోట్ల విలువైన షేర్లకు బిడ్లు దాఖలవడం బట్టి చూస్తే వీటికున్న క్రేజ్‌ను అర్థం చేసుకోవచ్చు. దీంతో వచ్చే వారం మార్కెట్‌లో కొత్త ఐపీఓల కంటే లిస్టింగుల సందడి ప్రధానంగా కనిపించనుంది.

**పసిడి ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడతాం**

లిస్టింగ్‌కు 19 సంస్థలు

స్టాక్ ఎక్స్ఛేంజీల్లో వచ్చేవారం మొత్తం 19 కంపెనీలు లిస్ట్ కానున్నాయి. ఇందులో ఆరు మెయిన్ బోర్డువి కాగా.. 13 ఎస్ఎంఈ విభాగానికి చెందినవి ఉన్నాయి. మెయిన్ బోర్డు నుంచి వస్తున్న వాటిలో కల్పతరు (2.26 రెట్ల సబ్‌స్క్రిప్షన్), ఎలెన్‌బ్యారీ ఇండస్ట్రియల్ గ్యాసెస్ (22.19 రెట్లు), గ్లోబల్ సివిల్ ప్రాజెక్ట్స్ (86.04 రెట్లు) సంస్థలు జులై 1న మంగళవారం లిస్ట్ కానున్నాయి.
మెగా ఐపీఓగా వచ్చిన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ (16.69 రెట్లు), సంభవ్ స్టీల్ ట్యూబ్స్ (31.82 రెట్లు) జులై 2న స్టాక్ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నాయి. ఇండో గల్ఫ్ క్రాప్‌సైన్స్ షేర్లు జులై 3న లిస్ట్ కానున్నాయి.
వీటితో పాటు ఏజేసీ జువెల్ మానుఫాక్చరర్స్, శ్రీ హరేకృష్ణ స్పాంజ్ ఐరన్, ఐకాన్ ఫెసిలిటేటర్స్, అబ్రమ్ ఫుడ్స్, సూపర్‌టెక్ ఈవీ, సన్‌టెక్ ఇన్‌ఫ్రా వంటి 13 సంస్థలు ఎస్ఎంఈ కేటగిరీలో లిస్ట్ కానున్నాయి.

**కొత్త ఐపీఓలు ఇవే..**

వచ్చేవారంలో బీ2బీ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ క్రిజాక్, ట్రావెల్ ఫుడ్ సర్వీసెస్ వంటి సంస్థలు మెయిన్‌బోర్డు కేటగిరీలో ఐపీఓకు వస్తున్నాయి. వీటితో పాటు సిల్కీ ఓవర్సీస్, పుష్ప జువెలర్స్, సెడార్ టెక్స్‌టైల్, మార్క్ లోయిర్ ఫ్యాషన్స్, వందన్ ఫుడ్స్ వంటివి ఎస్ఎంఈ కేటగిరీలో వచ్చేవారం సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి.

# పోస్టాఫీసుల్లోనూ డిజిటల్ చెల్లింపులు

**దేశవ్యాప్తంగా పోస్టాఫీసుల్లో ఆగస్టు నుంచి డిజిటల్ చెల్లింపులను స్వీకరించే విధానం అందుబాటులోకి రానుంది. డైనమిక్ క్యూఆర్ కోడ్‌తో లావాదేవీలను నిర్వహించేందుకు ఉపయోగపడే ఐటీ మౌలిక సదుపాయాల కల్పన ఆగస్టు నాటికి అన్ని పోస్టాఫీసుల్లో పూర్తవుతుందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఐటీ 2.0 కింద కొత్త సిస్టం పైలట్ ప్రాజెక్టు ఇప్పటికే కర్ణాటక సర్కిల్‌లో ప్రారంభమైందని పేర్కొన్నాయి.**

**మైసూర్ హెడ్ ఆఫీస్, బాగల్‌కోట్ హెడ్ ఆఫీసు మొదలైన ప్రాంతాల్లో క్యూఆర్ ఆధారిత బుకింగ్ సేవలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వివరించాయి. యూపీఐ వ్యవస్థతో పోస్టాఫీసుల ఖాతాలు అనుసంధానం కాకపోవడం వల్ల ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులను స్వీకరించే వెసులుబాటు ఉండటం లేదు. గతంలో సేల్ కౌంటర్స్‌లో స్టాటిక్ క్యూఆర్ కోడ్‌ను పోస్టల్ శాఖ ప్రవేశపెట్టినప్పటికీ, పదే పదే సాంకేతిక సమస్యలు తలెత్తడం, ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆ విధానాన్ని నిలిపివేసారు.**









# ప్రమాదాలు జరగకుండా ‘స్కార్పియో’లో కొత్త ఫీచర్లు

మహీంద్రా అండ్ మహీంద్రా తన పాపులర్ స్కార్పియోఎన్ ఎస్‌యూవీకి లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్)ను ప్రవేశపెట్టినట్లు తెలిపింది. దాంతోపాటు రూ.20.29 లక్షల (ఎక్స్ షోరూమ్) ధర కలిగిన కొత్త జెడ్ 8 టీ వేరియంట్‌ను కూడా విడుదల చేసింది. స్కార్పియోఎన్‌ను ప్రవేశపెట్టి మూడేళ్ల అయినట్లు కంపెనీ తెలిపింది. ఇప్పటి వరకు 2.5 లక్షల మంది ఈ సిరీస్ కస్టమర్లను సంపాదించుకున్నట్లు పేర్కొంది.కొత్తగా తీసుకొచ్చిన లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్)ను జెడ్ 8 ఎల్ వేరియంట్‌లో ప్రవేశపెడుతున్నట్లు ఎం అండ్ ఎం చెప్పింది. ఫార్వర్డ్ కొలిషన్ వార్నింగ్, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ విత్ స్టాప్ అండ్ గో, స్మార్ట్ పైలట్ అసిస్ట్, లేన్ డిపార్చర్ వార్నింగ్, లేన్ కీప్ అసిస్ట్, ట్రాఫిక్ సైన్ రికగ్నిషన్, హై బీమ్ అసిస్ట్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లను ఇది కలిగి ఉన్నట్లు పేర్కొంది. ఈ ఫీచర్లు డ్రైవర్ అవగాహనను పెంచేందుకు, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గించడం లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు కంపెనీ తెలిపింది.
అదనంగా మహీంద్రా తన ఐసీఈ ఎస్‌యూవీ ఇంజిన్‌లో స్పీడ్ లిమిట్ అసిస్ట్, ఫ్రంట్ వెహికల్ స్టార్ట్ అలర్ట్ అనే రెండు కొత్త ప్రత్యేక ఫీచర్లను ప్రవేశపెట్టింది. వెహికిల్ నిర్దిష్టమైన వేగాన్ని దాటినప్పుడు స్పీడ్ లిమిట్ అసిస్ట్ యాక్టివ్ అయి డ్రైవర్‌కు సమాచారం తెలియజేస్తుంది. సింగిల్ బటన్ ప్రెస్ చేయడం ద్వారా క్రూయిజ్ కంట్రోల్ సెట్టింగ్‌ను వాడుకోవచ్చు. ఫ్రంట్ వెహికల్ స్టార్ట్ అలర్ట్ ద్వారా ముందున్న వాహనం కదలడం ప్రారంభిస్తే వీడియో, ఆడియో ఫీడ్ బ్యాక్‌ను అందిస్తుంది. ఇది ట్రాఫిక్‌లో చాలా ఉపయోగపడుతుందని కంపెనీ చెప్పింది.

# నెల రోజుల్లో 43 లక్షల కొత్త కనెక్షన్లు





**జియో, ఎయిర్‌టెల్ జోరు**

దేశీయంగా మే నెలలో టెలికం యూజర్ల సంఖ్య స్వల్పంగా 43,58,231 మేర పెరిగి 120.7 కోట్లకు చేరింది. కొత్త యూజర్లలో సింహభాగం 99.84 శాతం వాటాను (43,51,294 కనెక్షన్లు) రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్ దక్కించుకున్నాయి. టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ విభాగంలో రిలయన్స్ జియో యూజర్ల సంఖ్య నికరంగా 27 లక్షల కొత్త కస్టమర్లతో 47.24 కోట్లకు చేరింది. 40.92 శాతం మార్కెట్ వాటా ఉంది.
భారతీ ఎయిర్‌టెల్ సబ్‌ర్‌స్కయిబర్స్ సంఖ్య నికరంగా 2.75 లక్షలు పెరిగి 39 కోట్లకు చేరగా, 33.61 శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది. అయితే సంక్షోభంలో ఉన్న వొడాఫోన్ ఐడియా 2.74 లక్షల మంది, ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ 1.35 లక్షలు, ఎంటీఎన్ఎల్ 4.7 లక్షల మంది కస్టమర్లను కోల్పోయాయి. వైర్‌లైన్ సెగ్మెంట్‌లో జియో కొత్త యూజర్ల సంఖ్య 12.76 లక్షలు, ఎయిర్‌టెల్ యూజర్లు 99,000, టాటా టెలీసర్వీసెస్ సబ్‌స్క్రైబర్స్ 4,890, వొడాఫోన్ ఐడియా యూజర్ల సంఖ్య 1,795 పెరిగింది. ప్రభుత్వ రంగ ఎంటీఎన్ఎల్ అత్యధికంగా 66,834 మంది, బీఎస్ఎన్ఎల్ 46,000 మంది కస్టమర్లను కోల్పోయాయి. దేశీయంగా మొత్తం ల్యాండ్‌లైన్ కనెక్షన్లు 3.34 శాతం పెరిగి 3.86 కోట్లకు, మొబైల్ కనెక్షన్లు 116.84 కోట్లకు చేరాయి. ఏప్రిల్‌లో మొత్తం యూజర్ల సంఖ్య 120.3 కోట్లు.

# వడ్డీరేట్లు సవరించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) వడ్డీ రేట్లను మరోసారి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 25, 2025 నుంచి బ్యాంక్ రూ.3 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై సింగిల్ ఎఫ్‌డీ కాల పరిమితిపై వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు (బీపీఎస్) తగ్గించింది. 2025 జూన్ 10న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును 6 శాతం నుంచి 5.5 శాతానికి తగ్గించింది. అందుకు అనుగుణంగా బ్యాంకు కూడా తన కస్టమర్లకు వడ్డీ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.


**ఏ ఎఫ్‌డీ ప్రభావితం అవుతుందంటే..**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 15 నెలల కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీలపై వడ్డీ రేటును 18 నెలలకు తగ్గించింది. గతంలో ఈ రేటు సాధారణ కస్టమర్లకు 6.60 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.10 శాతంగా ఉండేది. ఇప్పుడు సాధారణ కస్టమర్లకు 6.35 శాతం, సీనియర్లకు 6.85 శాతంగా ఉంది. బ్యాంక్ సాధారణ ప్రజలకు (18 నెలల నుంచి 21 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉంటే) 2.75% నుంచి 6.60% వరకు, సీనియర్ సిటిజన్లకు రూ .3 కోట్ల కంటే తక్కువ మొత్తాలకు 3.25% నుంచి 7.10% వరకు ఎఫ్‌డీ రేట్లను అందిస్తుంది.

**ముందస్తు ఉపసంహరణకు జరిమానా**

ఎఫ్‌డీని ముందుగా నిర్ణయించిన కాలపరిమితి కంటే ముందుగానే విత్‌డ్రా చేస్తే బ్యాంక్ జరిమానా వసూలు చేస్తుందని గుర్తుంచుకోవాలి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నిబంధనల ప్రకారం మెచ్యూరిటీకి ముందే ఎఫ్‌డీని ఉపసంహరించుకుంటే మీ డబ్బు బ్యాంకులో ఉన్న కాలానికి వర్తించే రేటు కంటే 1% తక్కువగా పొందుతారు.

HDFC BANK
We understand your world




# 'ది ఫ్యామిలీ మ్యాన్' అభిమానులకు సర్‌ప్రైజ్

ఓటీటీలో 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉన్నారు. వారిని సర్‌ప్రైజ్ చేస్తూ తాజాగా ఒక వీడియోను మేకర్స్ విడుదల చేశారు. తొలి సిరీస్ 2019లో విడుదల కాగా.. రెండో సీజన్ 2021లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ రెండు సిరీస్‌లు సూపర్ హిట్ కావడంతో ది ఫ్యామిలీ మ్యాన్ నుంచి మూడో భాగం త్వరలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్‌లో మనోజ్ బాజ్‌పాయ్ కీలక పాత్ర పోషించారు. ఆయనకు జోడీగా ప్రియమణి నటించారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించారు. త్వరలోనే అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అందుబాటులోకి రానుంది.ఈ సిరీస్ తొలి సీజన్ భారత్‌పై ఉగ్రవాదులు పన్నిన కుట్రలు, దాడులను అడ్డుకోవడం వంటి అంశాల చుట్టూ సాగుతుంది. రెండో సీజన్ తమిళ్ టైగర్స్‌పై చేసే ఆపరేషన్ వంటి కాన్సెప్ట్ ఉంటుంది. ఇందులో సమంత కూడా నటించిన విషయం తెలిసిందే. అయితే మూడో సీజన్.. కరోనా వ్యాక్సిన్ బ్యాక్ డ్రాప్, చైనా కుట్రలు అనే అంశంపై తీస్తామని రెండో సీజన్ చివర్లో చూపించారు. దేశభక్తుడైన గూఢచార పోలీసు అధికారి శ్రీకాంత్ తివారీగా మనోజ్ ప్రేక్షకులను మెప్పించగా. ఆయన సతీమణిగా ప్రియమణి ఆకట్టుకున్నారు. మూడో సీజన్‌లో ఈ జోడి మళ్లీ కనిపించనుంది. ఆపై ఇందులో షరీబ్ హష్మీ, శ్రేయా ధన్వంతరీ, వేదాంత్ సిన్హా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# ఓటీటీలో దూసుకెళ్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ

సాయిరామ్ శంకర్ కథానాయకుడిగా నటించిన సీట్ ఎడ్జ్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ఒక పథకం ప్రకారం'. వినోద్ విజయన్ దర్శకత్వం వహించారు. వినోద్ విజయన్ ఫిల్మ్స్ విహారి సినిమా హౌస్ ప్రై.లి. సంస్థలపై గార్లపాటి రమేష్‌తో వినోద్ కుమార్ విజయన్ నిర్మించారు. ఫిబ్రవరి 7న సినిమా థియేటర్లలోకి వచ్చింది. అయితే వెండితెరపై ఆశించిన స్థాయిలో విజయం సాధించని ఈ చిత్రం.. డిజిటల్ స్క్రీన్‌పై మాత్రం దూసుకెళ్తుంది. జూన్ 27 నుంచి సన్ నెక్స్ట్ ఓటీటీలో స్ట్రీమింగ్ అతున్న ఈ చిత్రం.. రికార్డ్ వ్యూస్ సాధిస్తూ వీక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటూ దూసుకు వెళుతోంది. ఈ సందర్భంగా నిర్మాతలు గార్లపాటి రమేష్, వినోద్ విజయన్ మాట్లాడుతూ... ''మంచి సినిమా తీస్తే ప్రేక్షకుల ఆదరణ తప్పకుండా ఉంటుందని మరోసారి రుజువైంది. థియేటర్లలో విడుదలైన తర్వాత మాత్రమే కాకుండా ఓటీటీలో విడుదలైన తర్వాత కూడా ప్రశంసలు రావడం సంతోషంగా ఉంది' అన్నారు. ఈ సినిమా కథ విషయానికొస్తే.. సిద్ధార్థ్ నీలకంఠ అనే పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాత్రలో హీరో సాయిరామ్ శంకర్ నటించారు. విశాఖ నగరంలో జరిగిన వరుస హత్యల మీద అతని మీద పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తారు. నిజంగా ఆ హత్యలు సిద్ధార్థ్ చేశాడా? లేదంటే వాటి వెనుక వేరొకరు ఉన్నారా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# బీర్ తాగుతూ గ్లామర్ ట్రీట్ ఇచ్చిన హీరోయిన్

నాని నటించిన జెర్సీ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అయింది 'శ్రద్ధా శ్రీనాథ్'.. కొద్దిరోజుల క్రితం డాకు మహారాజ్ సినిమాలో కూడా ఆమె మెప్పించింది. అయితే, తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవు తున్నాయి. సిల్వర్ స్క్రీన్‌పై హోమ్లీగా కనిపించిన ఆమె బికినీ షోతో అభిమానులకు గ్లామర్ ట్రీట్ అందించింది. ఆమె బీర్ తాగుతూ ఉందంటూ గుర్తించిన కొందరు ఆ ఫోటోను హైలెట్ చేస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్ రీసెంట్‌గా మాల్దీవ్స్ వెకేషన్‌లో ఎంజాయ్ చేసింది. అక్కడ బికినీలో దిగిన ఫొటోలను తన సోషల్ మీడియాలో పంచుకుంది. సినిమాల్లో ఎంతో పద్ధతిగా కనిపించే శ్రద్ధా శ్రీనాథ్ ఇలా పబ్లిక్‌గా బీర్ తాగుతూ బికినీలో ఫోజులు ఇవ్వడంతో నెటిజన్లు అందరు ఆశ్చర్యపోతున్నారు. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడలో నటించిన ఈ బ్యూటీ త్వరలో హిందీ సినిమాలో నటించే ఛాన్స్ దక్కించుకుంది. అందుకే ఆమె ఇలాంటి గ్లామర్ ట్రీట్ ఇస్తుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు.



# చెత్తగా నటించావ్.. పోయి మానిటర్‌లో చూస్కోపో అని తిట్టడంతో ఏడ్చేశా..



విమర్శలు అందుకోని సెలబ్రిటీలు ఉండరు. ఏదో ఒక సందర్భంలో, ఏదో ఒక సినిమా రూపంలో వారు విమర్శలపాలవుతూనే ఉంటారు. హీరోయిన్ కీర్తి సురేశ్ కూడా అలా తిట్లు తినే ఇక్కడివరకు వచ్చిందట! ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ఉప్పు కప్పురంబు. సుహాస్ కీలక పాత్ర పోషించిన ఈ మూవీ అమెజాన్ ప్రైమ్‌లో జూలై 4న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి సురేశ్ తనను బాధపెట్టిన ఓ సంఘటనను చెప్పుకొచ్చింది.

**ఇప్పటికీ బాగా గుర్తు**

కీర్తి మాట్లాడుతూ.. ప్రియదర్శన్ సర్ డైరెక్ట్ చేసిన మలయాళ చిత్రం(గీతాంజలి)తో కథానాయికగా నా జర్నీ మొదలైంది. అప్పుడు జరిగిన ఓ సంఘటన నాకు చాలా బాగా గుర్తుంది. ఓ సన్నివేశం షూటింగ్ అయ్యాక.. ఎంత చెత్తగా చేశావో తెలుసా? వెళ్లి మానిటర్ చూసుకోపో అని తిట్టాడు. నాకు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. నాకు అది మొదటి సినిమా కావడంతో ఏడ్చేశాను. ఆయన అందరినీ అలానే అనేస్తాడు. ఆయన కూతురు, నటి కళ్యాణి ప్రియదర్శన్‌ను కూడా అలాగే తిట్టేవాడు.

**అంతదాకా తెచ్చుకోను**

కానీ ఉప్పుకప్పురంబు డైరెక్టర్ అని శశి మాత్రం నటీనటులకు చాలా స్వేచ్ఛ ఇస్తాడు. ఈయన ఆవేశంతో తిట్టేవరకు పరిస్థితులు చేయిదాటిపోనివ్వను. అప్పటికే ఆయన చెప్పిన సీన్‌లో బాగా నటిస్తాను. ఇంకో విషయమేంటంటే.. ఈ డైరెక్టర్ మంచి నటుడు కూడా! చాలామంది డైరెక్టర్లు చెప్తారంతే.. కానీ ఈయన ఎలా యాక్ట్ చేయాలని చేసి చూపిస్తాడు అని కీర్తి సురేశ్ చెప్పుకొచ్చింది. గీతాంజలి చిత్రంతో హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన కీర్తి సురేశ్.. తెలుగులో నేను శైలజ, నేను లోకల్, మహానటి, రంగ్‌దే, దసరా, సర్కారువారిపాట వంటి పలు చిత్రాల్లో నటించింది. కల్కి 2898 ఏడీ చిత్రంలో ప్రభాస్ వాడే కారుకు వాయిస్ ఓవర్ ఇచ్చింది.

# జలపాతం వద్ద సీన్.. జ్ఞాపకశక్తి కోల్పోయిన అమ్రిష్ పురి



హీరోయిన్ కాజోల్‌కు మతిమరుపు ఉండేది. కుచ్‌కుచ్ హోతా హై సినిమా సెట్‌లో పదేపదే అన్నింటినీ మర్చిపోయేది. ఓసారి తనే ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే లెజెండరీ నటుడు అమ్రిష్ పురి ఒకానొక సందర్భంలో తనెవరన్నది కూడా మర్చిపోయాడని చెప్పింది. ఓ ఇంటర్వ్యూలో కాజోల్ మాట్లాడుతూ.. అజయ్ దేవ్‌గణ్, అమ్రిష్ పురి ఓ సినిమాలో కలిసి నటించారు.

**అంతా మర్చిపోయిన అమ్రీష్‌పురి**

అందులో అమ్రీష్.. జలపాతం కింద నిల్చునే సీన్ ఉంది. అందుకోసం ఆయన వాటర్‌ఫాల్ కింద నిలబడ్డారు. పైనుంచి ఎంతో వేగంగా వస్తున్న నీళ్లు ఆయన తలను కొట్టుకుంటూ కిందపడేవి. తలకు రక్షణగా ఏదీ పెట్టలేదు. సన్నివేశం అయిపోగానే ఆయన వాటర్‌ఫాల్ నుంచి వచ్చేశారు. కానీ అన్నీ మర్చిపోయాడు. అసలేదీ గుర్తులేదు. నేనెవర్ని? నేనిక్కడేం చేస్తున్నాను? అని ప్రశ్నించాడు. సెట్‌లో ఉన్నవాళ్లందరికీ భయంతో చెమటలు పట్టాయి. తనకు జ్ఞాపకశక్తి రావడానికి మూడు గంటలు పట్టింది.

కరడుగట్టిన విలన్‌గా..ఇప్పుడు తల్చుకుంటే సరదాగా అనిపిస్తుందేమోకానీ ఆ సమయంలో మాత్రం అందరూ చాలా భయపడ్డారు అని చెప్పుకొచ్చింది. అమ్రీష్ పురి, అజయ్ దేవ్‌గణ్.. టార్జాన్: ద వండర్ కార్, ఫూల్ ఔర్ కాంటే, హల్‌చల్, గెయిర్ వంటి చిత్రాల్లో కలిసి నటించారు. హిందీలో వందలాది సినిమాలు చేసిన అమ్రిష్‌పురి.. ఆదిత్య 369, బాబా, జగదేక వీరుడు అతిలోక సుందరి, మేజర్ చంద్రకాంత్, నిప్పురవ్వ వంటి పలు చిత్రాల్లో నటించారు. కరడుగట్టిన విలన్‌గా ప్రేక్షకులను తన ఆహార్యంతోనే భయపెట్టేవారు. 2005లో బ్లడ్ క్యాన్సర్‌తో కన్నుమూశారు.

# కన్నప్పపై 'ఆర్జీవీ' ట్వీట్.. మంచు విష్ణు రియాక్షన్

మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమాపై చాలామంది ప్రశంసలు కురిపిస్తున్నారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాక్సాఫీస్ వద్ద హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో దూసుకుపోతున్న కన్నప్ప చిత్రాన్ని తాజాగా చూసినట్లు ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ తెలిపారు. ఈ మూవీపై తన అభిప్రాయాన్ని వాట్సప్ ద్వారా మంచు విష్ణుతో పంచుకున్నారు. అయితే, ఇదే విషయాన్ని విష్ణు సోషల్‌మీడియాలో పంచుకున్నారు. ఆర్జీవీ పంపిన మెసేజ్‌ను కూడా స్క్రీన్ షాట్ తీసి షేర్ చేశారు.



కన్నప్ప సినిమా చూశానంటూ ఆర్జీవీ ఇలా మెసేజ్ చేశారు. 'మొదటి నుంచి నాకు దేవుడు, భక్తి వంటి అంశాలపై నమ్మకం లేదు. ఈ కారణం వల్లే భక్తితో వచ్చే సినిమాలను నేను చూడలేదు. అయితే, నేను కాలేజీలో చదువుతున్న రోజుల్లో భక్త కన్నప్ప మూవీని నాలుగుసార్లు చూశాను. కానీ, ఆ సినిమాలో నటించిన నటీనటుల కోసమే చూశాను. ఇప్పటి కన్నప్ప సినిమా విషయానికొస్తే తిన్నడుగా నువ్వు అద్భుతంగా నటించావు అనడం కంటే జీవించేశావ్ అని చెప్పడం కరెక్ట్. ఆలయంమంత భక్తితో ఉన్న వ్యక్తిలా వెండితెరపై కనిపించావు. కొన్ని సీన్లు చూస్తున్నప్పుడు నీ నటన అద్భుతం.. ఒక్కోసారి ఊపిరి తీసుకోనివ్వలేదే కూడా.. సినిమా క్లైమాక్స్‌లో శివలింగం నుంచి వచ్చే రక్తాన్ని ఆపేందుకు తిన్నడు తన రెండు కళ్లను సమర్పించే సీన్‌లో నీ నటన గురించి ఎంత చెప్పినా కూడా తక్కువే అవుతుంది.

నేనొక నాస్తికుడిని. ఇలాంటి సన్నివేశాలు పెద్దగా నచ్చవు. కానీ, నీ నటనతో నన్ను మార్చేశావ్.. వాటిని ఇష్టపడేలా చేశావు. శివభక్తుడిగా నువ్వు నటించిన ఈ రోల్ ఎప్పికటికీ మాస్టర్‌క్లాస్‌గా నిలుస్తోంది. సినిమా చివరి సీన్‌లో నీవు పలికించిన భావోద్వేగాలు పతాకస్థాయికి చేరుతాయి. అప్పుడు ఎవరైనా సరే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తుంది.' అని విష్ణుకు వాట్సాప్‌లో ఆర్జీవీ మెస్సేజ్ చేశారు. తన సినిమాపై ఆర్జీవీ చూపిన ప్రేమకు మంచు విష్ణు కూడా ఇలా రియాక్ట్ అయ్యారు. 'రాము గారు.. మీరు నన్ను ఏడిపించేశారు. చాలా రోజులుగా నా కన్నీళ్లను ఆపుకొంటున్నా. ఈ సినిమా నా జీవితంలో అత్యంత సవాల్‌తో కూడుకుంది. ఇప్పటి వరకు చాలామంది ఈ ప్రాజెక్ట్‌పై ద్వేషాన్నే చూపారు. కానీ, నమ్మకంతో ముందుకు వెళ్లాను.' అని ఆయన అన్నారు.



# ప్రాక్టీస్ సెషన్‌లో చెమటోడ్చిన అర్ష్‌దీప్ సింగ్

ఇంగ్లాండ్‌తో బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్ట్ మ్యాచ్ జులై 2 నుంచి ప్రారంభం కానుంది. లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఓటమి పాలైంది. దీంతో సిరీస్‌లో 10 తేడాతో వెనకబడింది. ఈ నేపథ్యంలో రెండో టెస్ట్ మ్యాచ్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. వర్క్‌లోడ్ దృష్ట్యా జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడనున్నాడు. అతడు ఇప్పటికే మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆడిన నేపథ్యంలో మరో రెండు మ్యాచ్‌లకే అందుబాటులో ఉండనున్నాడు. అయితే అవి ఏ మ్యాచ్‌లనేది అధికారికంగా వెల్లడి కాలేదు. అలాగే రెండో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా ఆడతాడో, లేదో అనే విషయమై ఇప్పటికీ స్పష్టత లేదు. ఒకవేళ బుమ్రా రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఆడకుంటే.. అర్షదీప్ సింగ్ టీమ్‌ఇండియా తరపున టెస్ట్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. అతడు ఇప్పటికే వైట్ బాల్ క్రికెట్‌లో తన సత్తా చాటాడు. అలాగే అతడికి కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవంతో పాటు, ఇంగ్లాండ్‌లోని కండీషన్స్‌పై కాస్తోకూస్తో అవగాహన ఉంది. ఇది టీమ్‌ఇండియాకు సానుకూలంగా మారనుంది. బుమ్రా విషయంలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో ఎడ్జ్‌బాస్టన్ నెట్స్‌లో అర్షదీప్ సింగ్ బౌలింగ్‌లో చెమటోడ్చాడు. అలాగే పేసర్ మహ్మద్ సిరాజ్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా టెయిలెండర్స్ బ్యాటింగ్‌లో కుప్పకూలిన నేపథ్యంలో.. ఈ లోపం మీద దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ కూడా.. టీమ్‌ఇండియా టెయిలెండర్స్‌ను తొందరగా పెవిలియన్‌కు పంపించడం వల్లే తాము మొదటి మ్యాచ్‌లో గెలిచామన్నాడు.బుమ్రా, ప్రసిద్ధ్‌కృష్ణ మాత్రం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. రెండో టెస్ట్ మ్యాచ్ జరగనున్న ఎడ్జ్‌బాస్టన్‌లో డ్రై, ఫ్లాట్ పిచ్ ఉంటే టీమ్‌ఇండియా ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశముంది.



# వరుసగా 2 గోల్డ్ మెడల్స్ కొట్టి.. టాప్ లేపిన నీరజ్

అంతర్జాతీయ వేదికలపై అద్భుతమైన ప్రదర్శనలతో అదరగొట్టిన భారత స్టార్ జావలిన్ త్రోవర్ నీరజ్ చోప్రా టాప్ లేపాడు. నాలుగు రోజుల వ్యవధిలోనే 2 టైటిల్స్‌తో అదరగొట్టి మళ్లీ నంబర్ వన్ స్థానంలోకి దూసుకొచ్చాడు. పురుషుల జావెలిన్ త్రో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. గ్రెనడాకు చెందిన ఆండర్సన్ పీటర్స్ పక్కకు నెట్టి ఫస్ట్ ర్యాంక్ సాధించాడు.

వరల్డ్ అథ్లెటిక్స్ ఈ వారం ప్రారంభంలో ర్యాంకింగ్స్‌ను అప్‌డేట్ చేసింది. దీని ప్రకారం 1,445 పాయింట్లతో నీరజ్ చోప్రా మొదటి స్థానం దక్కించుకున్నాడు. ఆండర్సన్ పీటర్స్ 1,431 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడని ఒలింపిక్స్.కామ్ వెల్లడించింది. పాకిస్తాన్ ఒలింపిక్ ఛాంపియన్ అర్షద్ నదీమ్ 1,370 పాయింట్లతో 4వ స్థానంలో ఉన్నాడు. దోహా డైమండ్ లీగ్‌లో ఈటెను 91.06 మీటర్లు విసిరి గోల్డ్ మెడల్ సాధించిన జర్మనీ త్రోవర్ జూలియన్ వెబర్ తాజా ర్యాంకింగ్స్‌లో 3వ స్థానంలో నిలిచాడు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన టోక్యో 2020 ఒలింపిక్స్ రజత పతక విజేత జాకుబ్ వాడ్లెజ్ 5వ స్థానంలో ఉన్నాడు.పారిస్ ఒలింపిక్స్ తర్వాత, 2024 సెప్టెంబర్‌లో నీరజ్ చోప్రా.. అగ్రస్థానాన్ని కోల్పోయాడు. పారిస్ ఒలింపిక్స్‌లో అతడు రజత పతకం సాధించగా, పాకిస్తాన్ త్రోవర్ అర్షద్ నదీమ్ గోల్డ్ మెడల్ గెలిచాడు. పీటర్స్ కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు.

కాగా, పారిస్ డైమండ్ లీగ్ మీట్‌లో భాగంగా మంగళవారం జరిగిన పోటీల్లో టాప్‌లో నిలిచిన నీరజ్.. బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అంతకుముందు ఒస్ట్రావా గోల్డెన్ స్పైక్స్ అథ్లెటిక్స్ మీట్‌లోనూ స్వర్ణ పతకం సాధించి సత్తా చాటాడు. వరుసగా రెండు గోల్డ్ మెడల్స్ గెలవడంతో పురుషుల జావెలిన్ త్రో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మరోసారి నంబర్‌వన్‌గా నిలిచాడు.



# మెరిసిన మంధాన, శ్రీ చరణి.. తొలి టీ20లో ఇంగ్లాండ్‌పై భారత్ ఘన విజయం

ఇంగ్లాండ్ మహిళల జట్టుతో అయిదు టీ20ల సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 97 పరుగుల తేడాతో విజయం సాధించింది. స్మృతి మంధాన (112 ; 62 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లు) శతకంతో విరుచుకుపడటంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో ఇంగ్లాండ్ 14.5 ఓవర్లలోనే 113 పరుగులకు ఆలౌటైంది. నాట్ సీవర్ (66; 42 బంతుల్లో 10 ఫోర్లు) టాప్ స్కోరర్. బ్యూమాంట్ (10), ఆర్లోట్ (12) పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. భారత బౌలర్లలో శ్రీ చరణి (4/12) మెరిసింది. దీప్తి శర్మ 2, రాధా యాదవ్ 2, అమన్‌జ్యోత్, అరుంధతి రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు. రెండో టీ20 జులై 1న బ్రిస్టల్ వేదికగా జరగనుంది. భారత బ్యాటర్లలో మంధాన సెంచరీ చేయగా.. హార్లీన్ డియోల్ (43; 23 బంతుల్లో 7 ఫోర్లు) దూకుడుగా ఆడింది. షెఫాలీ వర్మ (20), రిచా ఘోష్ (12) పరుగులు చేశారు. మంధాన , షెఫాలీ తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆరంభం నుంచి నిలకడగా బౌండరీలు బాదిన స్మృతి.. ఎకిల్‌స్టోన్ వేసిన ఏడో ఓవర్‌లో రెండు సిక్స్‌లు బాదింది. ఆర్లోట్ బౌలింగ్‌లో షెఫాలీ వెనుదిరిగింది. తర్వాత వచ్చిన హర్లీన్ దూకుడుగా ఆడింది. లిన్సే స్మిత్ వేసిన పదో ఓవర్‌లో మూడు బౌండరీలు రాబట్టింది. జోరు కొనసాగించిన మంధాన.. లారెన్ బెల్ వేసిన 16 ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లు కొట్టి టీ20 తొలి శతకం (51 బంతుల్లో) అందుకుంది. అదే ఓవర్‌లో చివరి బంతికి హర్లీన్ ఔటైంది. దీంతో 94 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. చివరి నాలుగు ఓవర్లలో భారత్ 39 పరుగులు చేసి మూడు వికెట్లు కోల్పోయింది. మంధాన చివరి ఓవర్‌లో ఔటైంది. ఇంగ్లాండ్ బౌలర్లలో లారెన్ బెల్ 3, ఆర్లోట్, ఎకిల్‌స్టోన్ చెరో వికెట్ తీశారు.

# నితీశ్ రెడ్డి కాదు!.. శార్దూల్ స్థానంలో అతడే సరైనోడు:భారత మాజీ క్రికెటర్

ఇంగ్లండ్‌తో రెండో టెస్టు నేపథ్యంలో భారత తుదిజట్టు ఎంపిక ఆసక్తికరంగా మారింది. ఎవరిపై వేటు వేస్తారు? ఎవరికి కొత్తగా అవకాశం ఇస్తారు?.. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు?.. అన్న అంశాలు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.కాగా టెండుల్కర్ ఆండర్సన్ ట్రోఫీ ని టీమిండియా పరాజయంతో మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా లీడ్స్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో గిల్ సేన ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది. బ్యాటర్లు ఫర్వాలేదనిపించినా.. బౌలర్లు విఫలమయ్యారు. ఇక ఫీల్డింగ్‌లో అయితే టీమిండియా చెత్త ప్రదర్శన కనబరిచింది. ఏకంగా ఆరు క్యాచ్‌లు డ్రాప్ చేసి.. మూల్యం చెల్లించింది.



**శార్దూల్ విఫలం.. నితీశ్ రెడ్డికి అవకాశం?**

ఇక ఈ మ్యాచ్ సందర్భంగా పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఇటు లోయర్ ఆర్డర్‌లో.. అటు బౌలింగ్‌లో అతడు పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. రెండు ఇన్నింగ్స్‌లో కలిపి ఐదు పరుగులు చేసిన శార్దూల్.. మొత్తంగా రెండు వికెట్లు తీశాడు. ఆల్‌రౌండర్‌గా రాణిస్తాడనుకుంటే.. అతడి వల్ల ఉపయోగం లేకుండా పోయిందంటూ మాజీ క్రికెటర్లు సైతం శార్దూల్‌ను విమర్శించారు. ఈ నేపథ్యంలో రెండో టెస్టులో అతడిపై వేటు పడే అవకాశం ఉందని.. అతడి స్థానంలో ఆంధ్ర యువ సంచలనం నితీశ్ కుమార్ రెడ్డి జట్టులోకి వస్తాడని విశ్లేషకులు భావిస్తున్నారు.

**నితీశ్ కాదు!.. శార్దూల్ స్థానంలో అతడే కరెక్ట్!**

అయితే, టీమిండియా మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ మాత్రం ఇందుకు భిన్నంగా స్పందించాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ.. ''రెండో టెస్టు నుంచి శార్దూల్ ఠాకూర్‌ను తప్పిస్తారనే అనిపిస్తోంది. ఒకవేళ అదే జరిగితే అతడి స్థానాన్ని బౌలర్‌తోనే భర్తీ చేయాలి.ప్రసిద్ కృష్ణ సంగతి పక్కనపెడితే.. వైవిధ్యం కోసం పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను లేదంటే చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుదిజట్టులోకి తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది. ఏదేమైనా పిచ్ స్వభావాన్ని బట్టే వీరిద్దరిలో ఒకరు ఫైనల్ అవుతారు'' అని బద్రీనాథ్ అభిప్రాయపడ్డాడు. కుల్దీప్ యాదవ్ ఆడే అవకాశం ఎక్కువగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశాడు.కాగా తమిళనాడుకు చెందిన బద్రీనాథ్ 2008 2011 మధ్య టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. రెండు టెస్టులు, ఏడు వన్డేలు, ఒక టీ20 ఆడిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. ఆయా ఫార్మాట్లలో 63, 79, 43 పరుగులు చేశాడు. ఇదిలా ఉంటే.. భారత్ ఇంగ్లండ్ మధ్య రెండో టెస్టు (జూలై 26)కు బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియం వేదిక.

**ఇంగ్లండ్‌తో టెస్టులకు భారత జట్టు:**

**యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ, అభిమన్యు ఈశ్వరన్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, ధ్రువ్ జురెల్, నితీశ్ కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్, హర్షిత్ రాణా.**

# విండీస్ చిత్తు.. ఆసీస్‌దే తొలి టెస్టు

**బ్రిడ్జ్‌టౌన్:** వెస్టిండీస్‌తో తొలి టెస్టులో ఆస్ట్రేలియా 159 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనలో విండీస్ 141 పరుగులకే ఆలౌటైంది. లోయర్ ఆర్డర్ బ్యాటర్ షమార్ జోసెఫ్ (44) టాప్ స్కోరర్ కావడం గమనార్హం. జస్టిన్ గ్రీవ్స్ (38), జాన్ క్యాంప్‌బెల్ (23), కీసే కార్టీ (20) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. క్రెయిగ్ బ్రాత్‌వైట్ (4), బ్రాండన్ కింగ్ (0), రోస్టన్ ఛేజ్ (2), షై హోప్ (2), అల్జారీ జోసెఫ్ (0), జోమెల్ వారికన్ (3), సీల్స్ (0) విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ 5, నాథన్ లయన్ 2.. మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్ చెరో వికెట్ పడగొట్టారు. అలెక్స్ కేరీ, వెబ్‌స్టర్, హెడ్ హాఫ్ సెంచరీలు పది పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్‌ను అలెక్స్ కేరీ (65), వెబ్‌స్టర్ (61), ట్రావిస్ హెడ్ (61) ఆదుకొన్నారు. వెస్టిండీస్ పేసర్ షమర్ జోసెఫ్ (5/87) దెబ్బకు ఆసీస్ ఒక దశలో 65 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. సామ్ కొన్‌స్టాస్ (5), ఉస్మాన్ ఖవాజా (15), కామెరూన్ గ్రీన్ (15), జోష్ ఇంగ్లిస్ (15) విఫలమయ్యారు. అయితే ట్రావిస్ హెడ్ (61; 95 బంతుల్లో 8×4), బ్యూ వెబ్‌స్టర్ (61) జోడీ నిలకడగా ఆడి జట్టును ఆదుకుంది. హెడ్ ఔటయ్యాక.. అలెక్స్ కేరీ (65)తో వెబ్‌స్టర్ మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 310 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 180కే ఆలౌట్ కాగా.. విండీస్ 190 పరుగులు చేసింది.



# జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ భవిష్యత్తు ఏంటి?

**బూమ్.. బూమ్.. బుమ్రా.. టీమ్‌ఇండియా అమ్ముల పొదిలో అతడో అద్భుత అస్త్రం. అతడి పేరు చెబితేనే ప్రత్యర్థి బ్యాటర్లకు హడల్. అతడి చేతిలోంచి బ్రహ్మాస్త్రాల్లాంటి బంతులు రాకెట్‌వేగంతో దూసుకొస్తుంటే.. వాటిని ఎదుర్కోవడం కొమ్ములు తిరిగిన బ్యాటర్లకు కూడా సవాలే. కానీ అలాంటి బుమ్రా ఇప్పుడు వెన్నుగాయంతో సతమతమవుతున్నాడు! వర్క్‌లోడ్‌తో తన పరిధి తగ్గించుకుంటున్నాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో కొన్ని మ్యాచ్‌లకే పరిమితం కాబోతున్నాడు! మరి టెస్ట్ ఫార్మాట్‌లో జస్ప్రీత్ బుమ్రా భవిష్యత్తు ఏంటి?!**

ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రా గాయపడ్డాడు. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా దూరమయ్యాడు. ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరపున తిరిగి మైదానంలో అడుగుపెట్టాడు. ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌తో మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేశాడు. అయితే బుమ్రా మునుపటిలా పూర్తి ఫిట్‌గా అయితే లేడు! వర్క్‌లోడ్ నేపథ్యంలో అతడు ఇంగ్లాండ్ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ముందుగానే ప్రకటించాడు. అయితే అవి ఏఏ మ్యాచ్‌లన్నది మాత్రం వెల్లడించలేదు. లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. 24.4 ఓవర్లపాటు బౌలింగ్ చేసి 83 పరుగులిచ్చి 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అంతగా ప్రభావం చూపలేదు. 19 ఓవర్లు బౌలింగ్ చేసి 57 పరుగులిచ్చాడు. వికెట్లు మాత్రం తీసుకోలేకపోయాడు. ఇలా మొత్తంగా మొదటి టెస్ట్ మ్యాచ్‌లో 43.4 ఓవర్లపాటు బౌలింగ్ చేశాడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇన్ని ఓవర్లు బుమ్రా వేయడం అనేది ఓ రకంగా రిస్క్ తీసుకోవడమే. అందుకే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఆడటం లేదని సమాచారం. అధికారికంగా మాత్రం ఇప్పటి వరకు ధ్రువీకరించలేదు.

**టీమ్‌ఇండియాకూ కలవరమే!**

లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ జూన్ 24న ముగిసింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్ట్ మ్యాచ్ జులై 2 నుంచి ప్రారంభం కానుంది. అంటే రెండు టెస్ట్‌మ్యాచ్‌లకు మధ్య ఏడు రోజుల సమయం ఉంది. అయినా బుమ్రా రెండో మ్యాచ్ ఆడటంపై సందేహంగానే ఉంది. మూడో టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ వేదికగా జులై 10 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు మాత్రం బుమ్రా అందుబాటులో ఉంటాడనే వార్తలు వినవస్తున్నాయి. అంటే మ్యాచ్‌కు.. మ్యాచ్‌కు మధ్య ఇన్ని రోజులు విరామం బుమ్రాకు కావాల్సి వస్తోంది! ఓ రకంగా ఇది టీమ్‌ఇండియాను కలవరపరిచే విషయమే. అంతే కాకుండా ఇది బుమ్రా టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై కూడా అనేక సందేహాలను లేవనెత్తుతోంది. ఫిట్‌నెస్ సమస్యలతోనే అతడు కెప్టెన్ రేసు నుంచి కూడా తప్పుకున్న విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో.. బుమ్రా భవిష్యత్తులో సుదీర్ఘ కాలం టెస్ట్ క్రికెట్‌కు భారత్ తరపున ప్రాతినిధ్యం వహించలేడని పలువురు క్రికెట్ విశ్లేషకులు కుండబద్దలు కొడుతున్నారు. అతడు ఇకపై వైట్‌బాల్ క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తాడేమో.. అని పలువురు టీమ్‌ఇండియా అభిమానులూ అభిప్రాయపడుతున్నారు.

**ఇప్పటికిప్పుడు సాధ్యం కాదు..**

బుమ్రా స్థానాన్ని మరో బౌలర్‌తో భర్తీ చేయడం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే సూచనలు కనిపించడం లేదు. కానీ.. ప్రత్యామ్నాయ బౌలర్‌ను తయారు చేసుకోవాల్సిన బాధ్యత టీమ్‌ఇండియా కోచ్, యాజమాన్యంపై ఉంది. అలాగే ఫిట్‌నెస్ సమస్యలతో ఇంగ్లాండ్ సిరీస్‌కు ఎంపిక కాని మహమ్మద్ షమీ విషయంలోనూ ఇదే సూత్రం వర్తిస్తుంది! ప్రస్తుతం టెస్ట్ జట్టులో బుమ్రా తర్వాత 37 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన మహ్మద్ సిరాజ్ సీనియర్ బౌలర్‌గా ఉన్నాడు. అతడు కూడా ఈ మధ్య ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. తర్వాత ఆకాశ్‌దీప్‌నకు 7, ప్రసిద్ధ్ కృష్ణకు 4 టెస్ట్ మ్యాచ్‌ల అనుభవం ఉంది. ఇక యువ బౌలర్ అర్షదీప్ సింగ్ ఇంత వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఆడలేదు.

ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా సమీప భవిష్యత్తులో బౌలింగ్ పరంగా తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే సూచనలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో యువ బౌలర్లకు ఇదే అద్భుత అవకాశమూ కానుంది. చక్కటి ప్రతిభ చాటి, జట్టులో సుస్థిర స్థానం పొందేందుకు ఇంతకంటే చక్కటి ఛాన్స్ మరోటి ఉండదని క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు.



# నిలవాలంటే గెలవాలి

**చైనాతో భారత మహిళల హాకీ పోరు నేడు**

**ఓడితే ప్రొ లీగ్ నుంచి టీమిండియా అవుట్**



**బెర్లిన్:** పరాజయాల పరంపరకు బ్రేక్ వేయడమే లక్ష్యంగా భారత మహిళల జట్టు చైనాతో పోరుకు సిద్ధమైంది. అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్‌లో అమ్మాయిల జట్టు వరుసగా ఆరు మ్యాచ్‌ల్లోనూ ఓడింది. దీంతో తీవ్రమైన ఒత్తిడిలో కూరుకుపోయిన భారత్ ఎలాగైన చైనాపై జరిగే పోరులో గెలవాలనుకుంటుంది. ఈ మ్యాచ్ కూడా ఓడితే సలీమా టెటె సారథ్యంలోని భారత జట్టు ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ నుంచి నిష్క్రమించడం దాదాపు ఖాయమవుతుంది. మొత్తం 9 జట్లు తలపడుతున్న ఈ టోర్నీలో 14 మ్యాచ్‌లాడిన మహిళల జట్టు 10 పాయింట్లతో అట్టడుగున ఉంది.

ప్రొ లీగ్ నిబంధనల ప్రకారం అట్టడుగున నిలిచిన జట్టు ప్రస్తుత లీగ్‌లో చోటు కోల్పోతుంది. మళ్లీ ప్రొ లీగ్‌లో స్థానం కోసం ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో ఆడాల్సి ఉంటుంది. ఇలాంటి దుస్థితి నుంచి తప్పించుకోవాలంటే భారత్... చైనాపై గెలిచి తీరాలి. అప్పుడు అథమ స్థానం నుంచి తప్పించుకునే అవకాశం ఉంటుంది. హెడ్ కోచ్ హరేంద్ర సింగ్ కూడా తమ జట్టు ఈ యూరోపియన్ అంచెలో బోణీ చేయాలని గట్టిగా ఆశిస్తున్నాడు. ఈ ఏడాది సొంతగడ్డపై జరిగిన ప్రొ లీగ్‌లో రాణించిన జట్టు యూరోపియన్ అంచెకు వచ్చేసరికి చతికిలబడటం అనూహ్య పరిణామం.

ఆస్ట్రేలియా, అర్జెంటీనా, బెల్జియంలతో జరిగిన రెండేసి మ్యాచ్‌ల్లో... మొత్తం ఆరు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోవడం కోచ్ హరేంద్రకు ఏమాత్రం రుచించడం లేదు. కెప్టెన్ సలిమా టెటె ఈ డబుల్ హెడర్ (చైనాతో రెండు మ్యాచ్‌లు) కీలకమని చెప్పింది. భారత పురుషుల జట్టులాగే ఆఖర్లో బెల్జియంపై గెలిచినట్లే తాము కూడా చైనాపై గెలుస్తామని పేర్కొంది. చైనాతో చివరి సారిగా ఆడిన మ్యాచ్‌ల్లో భారత మహిళల జట్టు పైచేయి సాధించింది. గత నవంబర్‌లో బిహార్‌లో జరిగిన ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో లీగ్ దశలో 3-0తో గెలిచిన అమ్మాయిల జట్టు... ఫైనల్లో 1-0తో గెలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది. ఇప్పుడు ఈ సానుకూల పరిస్థితుల్నే అనుకూలంగా మలచుకొని విజయం సాధించాలనే పట్టుదలతో భారత మహిళల జట్టు బరిలోకి దిగుతోంది.